నంబర్ ప్లేట్ కనిపించని వాహనాలు సీజ్..!

కొత్తగూడెం క్రైం, జనవరి 24: రోడ్డు భద్రత, నేరాల నియంత్రణపై పోలీస్ శాఖ దృష్టి కేంద్రీకరించింది. ఇందులో భాగంగా, జిల్లాలో సరైన పత్రాలు లేని, నంబర్ ప్లేట్ సరిగ్గా లేని వాహనాలను పోలీస్ అధికారులు బుధవారం సీజ్ చేశారు. కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లెందు, మణుగూరు, భద్రాచలం సబ్ డివిజన్లలోని 28 లా అండ్ ఆర్డర్ పీఎస్‌లు, రెండు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రధాన కూడళ్ల వద్ద అధికారులు బుధవారం ఏక కాలంలో వాహన తనిఖీలు చేపట్టారు. పత్రాలు లేని వందల వాహనాలను పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ వాహనాలతో కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషనన్లు నిండిపోయాయి. త్రిబుల్ రైడ్, ర్యాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించని వాహనదారులపై కేసులు నమోదు చేసి, జరిమానాలు విధించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనానికి నంబర్ ప్లేట్ లేకపోయినా, నంబర్ కనిపించకపోయినా చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు పోలీస్ అధికారులు చెప్పారు. సరైన పత్రాలు లేని వాహనాలు, అనుమానితుల నుంచి పత్రాలు లేని వాహనాలను పోలీస్ స్టేషన్లకు తరలించి సీజ్ చేశారు. సరైన పత్రాలు లేకుండా సీజ్ అయిన ద్విచక్ర వాహనాలను పత్రాలు సమర్పించి తీసుకెళ్లవచ్చని పోలీస్ అధికారులు తెలిపారు. 'సైలెన్సర్ షాట్స్'తో శబ్ద కాలుష్యం చేస్తున్న వాహనాలను సీజ్ చేయడంతోపాటు యజమానులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో సీజ్ చేసిన వాహనాలు

టేకులపల్లి : వాహనాలు తనిఖీ చేస్తున్న డీఎస్పీ, ఎస్సై

వాహనదారులకు పోలీసుల కౌన్సిలింగ్

మణుగూరుటౌన్, జనవరి 24: పట్టణంలో పట్టుబడ్డ వాహనదారులకు మణుగూరు సీఐ రమాకాంత్, ఎస్సై శ్రీనివాస్ కౌన్సిలింగ్ నిర్వహించారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పట్టుబడ్డ వాహనదారులతో మాట్లాడారు. వాహనదారులు హెల్మెట్ ధరించకపోయినా, సంబంధిత ధ్రువపత్రాలు, లైసెన్సులు లేకపోయినా, నెంబరు ప్లేట్లు లేకుండా డ్రైవింగ్ చేసినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు పోలీసుల సూచనలు పాటించాలన్నారు.

సారపాకలో...

సారపాక, జనవరి 24: ద్విచక్ర వాహనదారులు నెంబర్ ప్లేట్లు, వాహనపత్రాలు లేకుండా వాహనాలు నడిపితే ఉపేక్షించబోమని ఎస్సై రాజ్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం సారపాక ప్రధాన సెంటర్‌లో ఆయన వాహన తనిఖీల స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.

అశ్వాపురంలో..

అశ్వాపురం, జనవరి 24: అశ్వాపురం ప్రధాన సెంటర్‌లో సీఐ రవీందర్, ఎస్సై సురేశ్ బుధవారం సాయంత్రం వాహన తనిఖీలు చేపట్టారు. వాహనాలకు నెంబర్లు ప్లేట్లు, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మైనర్లతో డ్రైవింగ్ చేయిస్తే కఠిన చర్యలు

టేకులపల్లి, జనవరి 24: మైనర్లతో వాహనలు డ్రైవింగ్ చేయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి హెచ్చరించారు. బుధవారం టేకులపల్లిలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు డీఎస్పీ ఆధ్వర్యంలో ఎస్సై రమణారెడ్డి వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపుల భారీ వాహనలు పార్కింగ్ చేసి ప్రమాదాలకు కారణమైన వాహనదారులు, డ్రైవర్లుపై చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రతిఒక్కరూ రహదారి నిబంధనలు పాటించాలి

భద్రాచలం, జనవరి 24: ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ తోట తిరుపతి అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని ఆటో స్టాండ్ వద్ద ఆయన డ్రైవర్లకు రహదారి నిబంధనలపై అవగాహన కల్పించారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు ఎక్కువయ్యాయని, ప్రమాదాల నివారణకు వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, భాస్కర్, రవి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టత కోసం కృషి చేయండి : ఎంపీ నామా

మండల నాయకులతో మాట్లాడుతున్న ఎంపీ నామా

చంద్రుగొండ, జనవరి 24: గ్రామస్థాయిలో బీఆర్ఎస్ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం చంద్రుగొండ మండలం పోకలగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఖమ్మంలో ఎంపీ నామాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, పార్టీ పరిస్థితిపై ఎంపీ నామా ఆరా తీశారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. నామాను కలిసిన వారిలో బీఆర్ఎస్ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ, పోకలగూడెం గ్రామ అధ్యక్షుడు గుగులోత్ శ్రీనివాస్‌నాయక్(గడ్డం శ్రీను), ఇస్లావత్ వీరన్న, అజ్మీరా రమేష్, కొడెం నాగేశ్వరరావు, ఇస్లావత్ రవి, మాలోత్ సుమన్, బీసీ సంఘం నాయకులు పాల్గొనారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

అశ్వారావుపేట టౌన్, జనవరి 24: స్థానిక జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో బుధవారం ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. హెచ్ఎం హరిత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైద్యులు అఖిల్ విద్యార్థుల రక్త నమూనాలను సేకరించారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ.. విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహారావు, జీవీఆర్ ప్రసాద్, కిశోర్, సీఆర్‌పీ సిద్దాంతపు ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు ఆర్థిక సాయం

పాల్వంచ, జనవరి 24: స్థానిక అనుబోస్ ఇంజినీరింగ్ కాలేజీలో ఐదుగురు విద్యార్థినులకు రూ.20వేల చొప్పున భాగం పవన్‌కుమార్ జ్ఞాపకార్థంగా ఆయన కుటుంబీకులు బుధవారం చెక్కులను అందజేశారు. కాలేజీ పూర్వ విద్యార్థిని ఆళ్ల హరిణి ఒక విద్యార్థినికి రూ.20 వేలు ఇచ్చారు. కళాశాల చైర్మన్ భరత్‌కృష్ణ, కరస్పాండెంట్ అవని, వైస్ ప్రిన్సిపాల్ వెంకన్న పాల్గొన్నారు.

బాలికల విద్యను ప్రోత్సహించాలి : సీడీపీవో

చంద్రుగొండ, జనవరి 24: బాలికల విద్యను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సీడీపీవో నిర్మలాజ్యోతి అన్నారు. స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజంలో బాలికలను సైతం సమానంగా చూడాలని, విద్య ద్వారానే అన్ని హక్కులు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో డీసీపీ హరిప్రియ, వినోద్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ సుజాత, రాణి తదతరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ భూములు లాక్కోవద్దు

అశ్వారావుపేట టౌన్, జనవరి 24: హైకోర్టు నిర్మాణం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ, ఆర్టికల్చర్ భూములను బలవంతంగా లాక్కోవద్దని, ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని స్థానిక వ్యవసాయ కళాశాల విద్యార్థులు బుధవారం ఆందోళన నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రధాన ద్వారం వద్ద బైటాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం మాట్లాడుతూ.. ప్రభుత్వం జీవో 55 పేరుతో భూములు అప్పగించడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవోను వెనక్కి తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మంద నాగకృష్ణ, సీహెచ్ చరణ్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

సిబ్బంది క్రమశిక్షణతో నడుచుకోవాలి

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏరియా జీఎం

ఇల్లెందు రూరల్,జనవరి 24: సెక్యూరిటీ విభాగంలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో నడుచుకోవాలని సింగరేణి ఏరియా జీఎం జాన్ ఆనంద్ అన్నారు. బుధవారం 24 ఏరియాలోని రన్స్ అండ్ గోల్ఫ్ స్టేడియంలో నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది మొబలైజేషన్ పరేడ్ కార్యక్రమంలో మాట్లాడారు. ఆనంతరం గణతంత్ర దినోత్స ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో డీజీఎం జీవీ మోహన్‌రావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయి బేస్ బాల్‌కు మనోజ్ ఎంపిక

టేకులపల్లి, జనవరి 24: జాతీయస్థాయి బేస్ బాల్‌కు టేకులపల్లి ఏకలవ్య మోడల్ స్కూల్‌లో ఎనిమిదోవ తరగతి చదువుతున్న తేజావత్ మనోజ్ ఎంపికయ్యాడని ప్రిన్సిపల్ కే భద్రయ్య తెలిపారు. గత నెల 24వ తేదీన మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో జరిగిన రాష్ట్రస్థాయిలో పోటీలో ప్రతిభ కనబరిచి తృతీయ స్థానంలో నిలిచాడన్నారు. ఈ నెల 28వ తేదీన చత్తీస్‌గడ్ రాష్ట్రం కోర్బా జిల్లాలో జరిగే 67వ ఎస్‌జీఎఫ్ఐ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటాడని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మనోజ్, కోచ్ మహేష్‌ను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తోటి విద్యార్థులు అభినందించారు.

రామయ్యకు ఘనంగా నిత్య కల్యాణం

భద్రాచలం, జనవరి 24: భద్రాచలం సీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలో బుధవారం రామయ్యకు ఘనంగా నిత్యకల్యాణాన్ని నిర్వహించారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య పూజలు, నిత్య హోమాలు జరిపారు. అనంతరం బేడా మండపంలో స్వామివారికి అర్చకులు శాస్త్రోక్తంగా నిత్య కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

ఆదివాసీ సంస్కృతీపై అవగాహన కలిగి ఉండాలి

గుండాల, జనవరి 24: ఆదివాసీ సంస్కృతీ సంప్రదాయాలపై ఆదివాసీలు అవగాహన కలిగి ఉండాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్, సమ్మక్క–సారలమ్మ రీసెర్చ్ ఆర్కియాలజీ ఇండినస్ ట్రైబల్ జాయింట్ డైరెక్టర్ బుగ్గ కోటేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని శెట్టుపల్లి గ్రామంలో సనప వంశీయుల గోవిందరాజు ఆరాధ్యదైవం గుడివద్ద ఆదివాసీయుల ప్రత్యేకతపై అవగాహన కల్పించారు.

'మన బడి' వేగవంతానికి కలెక్టర్ ఆదేశం

పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రియాంక ఆల

పాల్వంచ, జనవరి 24: 'మన ఊరు–మన బడి' పనులను వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఆదేశించారు. పాత పాల్వంచలోని ప్రాథమిక పాఠశాలను, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో 'మన బడి' పనులను పరిశీలించారు. పనులు నత్తనడకన సాగుతున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. వేగవంతం చేయాలని పర్యవేక్షణ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాలను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ స్వామి, పంచాయతీరాజ్ డీఈ వెంకటేశ్వరరావు, సీడీపీవో కనకదుర్గ పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలకు పామాయిల్ రైతుల విజ్ఞప్తి

మంతికి సమస్యను వివరిస్తున్న సంఘం బాధ్యులు

దమ్మపేట రూరల్, జనవరి 24: పామాయిల్ పండ్ల గెలలకు కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ ప్రకారం ధర ఇప్పించాలని ఆంధ్రా, తెలంగాణ పామాయిల్ రైతులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని అల్లిపల్లిలో తెలంగాణ పామాయిల్ రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి ప్రసాద్ ఇంట్లో బుధవారం ఆంధ్రా, తెలంగాణ పామాయిల్ రైతు సంఘాల నాయకుల సమావేశానికి మంత్రి తుమ్మల అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి హాజరయ్యారు. రైతుల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో సంఘం జాతీయ అధ్యక్షుడు క్రాంతికుమార్, నాయకులు బొప్ప రామారావు, ఆలపాటి చంద్రశేఖర్, ముళ్లపూడి మురళి పాల్గొన్నారు.

బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మాట్లాడుతున్న సివిల్ జడ్జి కీర్తి చంద్రికరెడ్డి

ఇల్లెందు రూరల్, జనవరి 24: బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఇల్లెందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రికరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తెలంగాణ ట్రైబెల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ.. చిన్న వయస్సులో బాల్యవివాహాలు చేయవద్దన్నారు. అపరిచిత వ్యక్తుల వల్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మామిడి సత్య ప్రకాశ్, జాయింట్ సెక్రటరీ కార్తిక్, ట్రేజరర్ కాంపల్లి ఉమామహేశ్వరరావు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం మత్తులో యువకుల హల్ చల్

ఆళ్ళపలి, జనవరి 24: మద్యం మత్తులో ముగ్గురు యువకులు మరో ముగ్గురు వ్యక్తులపై దాడికి పాల్పడిన ఘటన మండల పరిధిలోని మర్కోడులో చోటుచేసుకున్నది. మర్కోడుకు చెందిన ముగ్గురు యువకులు గుండాల సహకార సంస్థ లోన్ రికవరీ సిబ్బందిపైచ ఓ వ్యక్తిపై అకారణంగా మద్యం మత్తులో దాడికి పాల్పడ్డారు. గాయాలపాలైన శోభన, సుమన్, నాని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై రతీష్ యువకులను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

డిగ్రీ అడ్మిషన్ల బ్రోచర్ ఆవిష్కరణ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 24: మణుగూరు డిగ్రీ కళాశాల అడ్మిషన్ల (దోస్త్ 2024) బ్రోచర్‌ను కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల బుధవారం ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్, దోస్త్ కో ఆర్డినేటర్ డాక్టర్ సల్లా రమేష్‌బాబు, అధ్యాపకులు డాక్టర్ మహ్మద్ కరీం, డాక్టర్ పి.భాస్కర్‌రావు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివ్ -24లో సెయింట్ పాల్స్ విద్యార్థి

భద్రాచలం, జనవరి 24: హర్యానా రాష్ట్రంలో జరిగిన ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివ్ –2024 లో సెయింట్ పాల్స్ స్కూల్ విద్యార్థి ఎన్ కిషన్ ఆదర్శ్ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించాడని ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్రహాం బుధవారం తెలిపారు. శాస్త్రీయ భావనలు, ఆవిష్కరణలపై జరిగిన ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి 4గురు ఉపాధ్యాయులు ఏడుగురు విద్యార్థులు పాల్గొన్నారని, ఈ సదస్సులో 23 దేశాల నుంచి సుమారు 10 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.

నైపుణ్యంతోనే మంచి అవకాశాలు
ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

ములకలపల్లి, జనవరి 24: ప్రస్తుత పరిస్థితుల్లో నైపుణ్యం ఉన్నవారికి ఏ రంగంలోనైనా మంచి అవకాశాలు దక్కుతాయని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండల పరిధిలోని జగన్నాధపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేకువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని బుధవారం ఆయన ఫౌండర్ వీరమనేని పూర్ణచందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నైపుణ్యంతో పాటు విద్యార్థులు సమయ నిర్వహణ, లక్ష్యసాధన, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి మెళకువలు, నాయకత్వ లక్షణాలు, సానుకూలత ఆలోచనలు వంటి అంశాలు కలిగి ఉండాలన్నారు. ఉపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

108 హోమాలతో చండీ పారాయణం

అశ్వారావుపేట, జనవరి 24: ప్రపంచ శాంతి, సౌభాగ్యం కోసం స్థానిక వీకేడీవీఎస్ రాజు కళాశాలలో బుధవారం గురూజీ అమృతానంద నాధ సరస్వతి శిష్యురాలు వేణుశ్యామం, వేదపండితుల ఆధ్వర్యంలో 108 హోమాలతో చండీహోమం నిర్వహించారు.

యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు వేడుకల్లో ఎస్పీ రోహిత్‌రాజ్

విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న ఎస్పీ రోహిత్‌రాజ్

దుమ్ముగూడెం, జనవరి 24: యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎస్పీ బిరుదరాజు రోహిత్‌రాజ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ములకపాడు పీహెచ్‌సీ క్రీడా మైదానం వద్ద నాలుగు రోజులుగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వాలీబాల్ మండల స్థాయి టోర్నమెంట్ బుధవారం ముగిసింది. ముగింపు వేడుకలకు ఎస్పీ హాజరై మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలు, యువత అభివృద్ధి కోసం పోలీసుశాఖ ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని అన్నారు. వాలీబాల్ టోర్నమెంట్‌లో 50 జట్లు పాల్గొనగా కొత్తమారేడుబాక జట్టు ప్రథమ బహుమతి సాధించింది. ఎస్పీ రోహిత్‌రాజ్ విజేతలకు ట్రోఫీ, ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సాయిమనోహర్, ఏఎస్పీ పంకజ్ పారితోష్, ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్ సింగ్‌తోపాటు సీఐలు దోమల రమేష్, అశోక్, ముత్యం రమేష్, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ రాజు వర్మ, ఎస్సైలు గణేష్, కేశవ, నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సింగరేణి ఉత్తమ అధికారులు, ఉద్యోగుల ఎంపిక

కొత్తగూడెం సింగరేణి, జనవరి 24: గణతంత్ర దినోత్సవం సందర్భంగా సింగరేణిలోని 11 ఏరియాల నుంచి 13 మంది ఉత్తమ అధికారులుగా, 13 మంది ఉత్తమ సింగరేణియన్లుగా ఎంపికయ్యారు. ఉత్తమ అధికారులుగా ఎంపికైన వారిలో కె.బసవయ్య (హెడ్డాఫీస్ జీఎం పర్సనల్ జీఎం), శ్రీనివాసరావు (డీవైఎస్ఈ, పీవీకే–5 ఇంక్లైన్), బోడా నాగేశ్వరరావు (ఈఈ), సిహెచ్.శ్రీనివాసరావు (ఎస్ఈ), అనిల్ గబలే (కాలరీ మేనేజర్), ఆర్.రమేష్ (అడిషనల్ మేనేజర్), ఎం.కాశీవిశ్వేశ్వరరావు (డీజీఎం), కె.జనార్దన్ (ఎస్‌వోఎం), టి.వెంకటరామిరెడ్డి (డీజీఎం), ఎం.తిరుమలరావు (ఏజీఎం), జె.నాగరాజు (ఏజీఎం), ఈ.సంపత్ (డీవైఎస్‌వో). కె.సత్యనారాయణ ప్రసాద్ (ఏజీఎం) ఉన్నారు. ఉత్తమ సింగరేణీయులుగా ఎంపికైన వారిలో ఎం.సురేష్ (జీఎం, కో ఆర్డినేషన్), కవిటి రమేష్ (సర్వేయర్), ప్రకాష్‌లాల్ శర్మ (ఈపీ ఆపరేటర్), అప్పాల లక్ష్మీనారాయణ (హెడ్ ఓవర్‌మెన్), రాజా ఆలీ (ఈపీ ఆపరేటర్), భగవాన్‌రెడ్డి (ఎస్‌డీఎల్ ఆపరేటర్), గొల్ల కృష్ణ (ఈపీ ఆపరేటర్), కుమ్మరి జెస్సీ రాజ్ (జనరల్ మజ్దూర్), ఎం.మధుకర్ (కోల్ కట్టర్), సుందర్ రాజన్ (కన్వేయర్ ఆపరేటర్), యద భూషణ్ కుమార్ సింగ్ (ఈపీ ఆపరేటర్), కోలాహలం నరసింహరాజు (ఫోర్‌మెన్), దూత రాయమల్లు (జూనియర్ అకౌంటెంట్) ఉన్నారు. కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగే గణతంత్ర దినోత్సవంలో ముఖ్య అతిథి నుంచి వీరు ప్రశంసా పత్రాలు అందుకుంటారు.

నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి

సింగరేణి డైరెక్టర్ జీ వెంకటేశ్వరరెడ్డి

ఇల్లెందు రూరల్, జనవరి 24: యాజమాన్యం నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులు, కార్మికులు సమన్వయంతో పనిచేయాలని సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) అధికారి జీ వెంకటేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం జేకే 5 ఉపరితల గనిలో పర్యటించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.. బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలన్నారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి, ఓబి, బ్లాస్టింగ్, లోడింగ్ పనులను ఏరియా జీఎం జాన్ ఆనంద్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏరియా జీఎం జాన్ ఆనంద్, ఎస్ఓటు జీఎం మల్లారపు మల్లయ్య, అధికారులు బొల్లం వెంకటేశ్వర్లు, ప్రహ్లాద్, పూర్ణచందర్, చిన్నయ్య, శివప్రాసాద్, నాగేశ్వరరావు, అంజీరెడ్డి పాల్గొన్నారు.

పేద గిరిజనులకు వైద్యసేవలు అందించాలి

డాక్టర్లు, నర్సులకు సూచనలు ఇస్తున్న పీవో ప్రతీక్‌జైన్

భద్రాచలం, జనవరి 24: ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వైద్యం చేయించుకునేందుకు వచ్చే పేద గిరిజనులకు వైద్యసేవలు అందించాలని, ప్రతిఒక్కరూ విధుల పట్ల అంకితభావంతో మెలగాలని భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాత ల్యాబ్ పక్కన రూములను పరిశీలించి ల్యాబ్ ఏర్పాటు చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణను ఆదేశించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ శిరీష, ఉపవైద్యాధికారి రాజ్‌కుమార్, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీసు క్యాంపులను సందర్శించిన ఎస్పీ

సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ రోహిత్‌రాజు

చర్ల, జనవరి 24: ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని చెప్పాపురం, ధర్మారం పోలీసు క్యాంపులను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు బుధవారం సందర్శించారు. అక్కడి పరిస్థితులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇటీవల మావోయిస్టులు దాడికి పాల్పడిన ధర్మారం క్యాంపును సందర్శించి మావోయిస్టుల దాడిన తిప్పికొట్టిన అక్కడి సిబ్బందిని ఎస్పీ రోహిత్‌రాజు అభినందించారు.

రామయ్య సేవలో ఎస్పీ రోహిత్‌రాజ్

భద్రాచలం, జనవరి 24: భద్రాచలం సీతారామచంద్రస్వామివారిని ఎస్పీ రోహిత్‌రాజ్ బుధవారం సాయంత్రం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా ధ్వజస్థంభం వద్ద నమస్కరించుకొని అంతరాలయంలోని మూలవరుల వద్ద ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. ఆయన వెంట పట్టణ సీఐ నాగరాజ్‌రెడ్డి, ఆలయ అధికారి ఉన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, Palvoncha Branch Rep. by its Branch Manager it is stated that **Goli Sriram** S/o. Krishna Murthy, Aged : 48Years, **Occ :** Welding Works, **R/o.** H.No.22-4-133,Vikalangula Colony, Palvoncha Town and Mandal, Bhadradri Kothagudem District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within 5 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

Rcc Building with a Plinth area of 634.25 Sq.Feet bearing H.No.22-4-133 in the house site of an extent 296.44 Sq.yards situated within the limits of Palvoncha Municipality, Vikalangula Colony, Palvoncha Town and Mandal, Bhadradri KothagudemDistrict bounded by : **EAST**: Municipal Road (58'.0" Feet), **WEST:** House of Usman Saheb,H.No. 22-4-120,(58'.0" Feet) **NORTH:** Municipal Road (46'.0" Feet), **SOUTH**: House of Khasim Bee, W/o.Md.Rahemathullah, H.No.9-1-22.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఆళ్లపల్లి, జనవరి 24: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి అన్నారు. ఈ మేరకు బుధవారం అనంతోగు కస్తూర్బా గాంధీ పాఠాశాలలో జాతీయ బాలికల దినోత్సం సందర్భంగా విద్యార్థులతో కస్తూర్బా ఎస్‌వో.పద్మ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయించారు. విద్యార్థినులు ఆత్మస్థైర్యంతో ముందు